నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 20, మార్చి 2024




## పెండింగ్ కోర్టు కేసులపై వీడియో కాన్ఫరెన్స్





2 లో..

# మట్కా రాయుళ్ల అరెస్ట్

- 1, 2, 3 టౌన్ పోలీస్ స్టేషన్లో 30 మంది నిందితులపై కేసులు
- లక్షల్లో లావాదేవీలకు అడ్డుకట్ట సూర్య వరుస కథనాలతో జూదగాళ్ళకు ముచ్చెమటలు
- గంజిబాబు, ప్రవీణ్, బుచ్చయ్య తో పాటు వారి అనుచరుల పై కేసులు




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - పేదల సోమ్ముతో జూదం నిర్వహిస్తూ.. సామాన్యుల జీవితాలను 'గంజి' పాలు చేస్తున్న మట్కాపై ఉక్కుపాదం మోపేందుకు సూర్య పత్రిక ప్రచురించిన వరుస కథనాలతో పోలీసు యంత్రాంగం మట్కా రాయుళ్ళ పై చర్యలు చేపట్టింది. వరుస కథనాలతో... గంజిబాబు, ప్రవీణ్, బుచ్చయ్యతో పాటు మరో 27 మంది పై కొత్తగూడెం పరిధిలోని 1, 2, 3 టౌన్ స్టేషన్ పోలీసులు గేమింగ్ యాక్టు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకోగా మరికొంత మంది పరారీలో ఉన్నారు. 1 టౌన్ లో పాత కొత్తగూడెం కి చెందిన నలుగురు పై, 2 టౌన్ లో ప్రవీణ్, బుచ్చయ్య, ఎస్.కె. జమీర్, యం.డి. ఇబ్రహీం, శ్రీనివాస్, శంకర్ ల పై, 3 టౌన్ లో గంజిబాబు, సలీమ్, సతీశ్, శ్రీరాములు రమేష్ లపై కేసులు నమోదు కాగా మరో 16 మంది పరారిలో ఉన్నారు. వీరిపై 9(1) టీఎస్ గేమింగ్ యాక్ట్ ను నమోదు చేశారు.

2 లో..

## మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



2 లో..

# కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో అండగా ఉన్న ముస్లిం మైనార్టీలు

-జిల్లాలో ముస్లిం మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి
-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురైషి

2 లో..

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో ముస్లిం మైనార్టీలు అండగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురైషి పేర్కొన్నారు.మంగళవారం పట్టణపరిధిలోని ఖురైషి కార్యాలయంలో వారి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



# మట్కా రాయుళ్ళ అరెస్ట్..


సూర్య
11 Mar 2024 - Page 1

# గంజిబాబు మట్కా దందా

లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- మట్కా దందాకు అడ్డుకట్ట పడటం లేదు. సాంకేతికత విస్తరిస్తుండంతో ఇంటర్ నెట్ వేదికగా గుట్టుగా కొనసాగిస్తున్నారు. తక్కువ సమయంలో సులభంగా డబ్బులు సంపాదించాలన్న అత్యాశలో పడి పేద, మధ్య తరగతి ప్రజలు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు.

- గంజి పాలు అవుతున్న పేద కుటుంబాలు
- అధికారుల కళ్లు గప్పి అక్రమంగా ఆట
- బానిసలవుతున్న పేద మధ్యతరగతి యువత
- రోజు లక్షల్లో లావాదేవీలు

2 లో..



సాంకేతికత ను అడ్డుపెట్టుకొని ఫోన్ ద్వారా జూదాన్ని విస్తరింపచేస్తూ సామాన్యుల నుండి బాడా బాబుల వరకు మట్కా కి బానిసలుగా మారుస్తూ, తమనేవ్వరు ఏమి చేయలేరని విర్రవీగుతున్న వారికి గత కొన్ని రోజులుగా కంటి మీద కునుకు లేకుండా చేసింది సూర్య పత్రిక.వరుస కథనాలు ప్రచురితమవుతుండడంతో చేసేదిలేక మట్కా మాఫియా కింగ్ లు కొందరు పూరొదిలి పోయినట్టుగా సమాచారం. అడ్డు అదుపు లేకుండా గల్లీ గల్లీ కి పాకిన మట్కా పై జిల్లా పోలీసు బాస్ కూడా సీరియస్ గా ఉన్నారని, కూకటివేళ్లతో మట్కాను పెకిలించాలని జిల్లా పోలీసు యంత్రాగంపై ఒత్తిడి తెచ్చినట్లు గా సమాచారం.ఇతర రాష్ట్రాల్లో చాలమణిలో ఉన్న మట్కాని కొత్తగూడెంలో పరిచయం చేసి ఈజీ మనీ కి ఆశపడి ఈ జూదాన్ని నిర్వహింస్తున్నారు. ఈ దందాలోకి మరికొంతమందిని లాగి కొత్తగూడెం అంతటా విస్తృతంగా విస్తరింపజేశారు. ఓపెన్ పాన పేర్లతో నడుస్తున్న ఈ దందాలో పోలీసుల దెబ్బలకు కొంతమంది తప్పుకున్న మరి కొందరు మాత్రం పట్టు వదలని విక్రమార్కుడిలా... ధనార్జనే ధ్యేయంగా ఈ దందా నడిపిస్తున్నారు. ఇప్పటికే వీరిపై పలు పోలీస్ స్టేషన్ లలో కేసులున్నప్పటికి కులవృత్తి లా జూదాన్ని కొనసాగిస్తున్నారు. అడ్డు చొప్పిన వారిని నోట్ల కట్టలతో అడ్డుకోవొచ్చనే ధీమా వీరిది. తమకేమీ తెలియదంటూ ఆమాయకంగా కలరింగ్ ఇస్తూ స్లీప్పులతో గేమ్ లు ఆడిస్తూ కోట్ల రూపాయలు కూడబెట్టుకుంటున్నారని వినికిడి. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, సింగరేణి ఏరియా, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో వారానికి కొంత మొత్తం ఇస్తూ తన అనుచరులతో ఈ దందాను నడిపిస్తున్నారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. రోజూ లక్షల్లో లావాదేవీలు చేస్తున్న మట్కా పై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి, ప్రస్తుతం కొందరిని అదుపులోకి తీసుకున్నప్పటికి మిగతా వారిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ముడుపువ్వులు ఆరు కాయల్లా సాగిస్తున్న గత గంజాయి డాన్ నేటి మట్కా కింగ్ కి ముచ్చెమటలు పట్టించింది సూర్య. నిఖార్సయిన వార్తలు రాస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ఎన్నో సాహసోపేత వార్తలను వెలుగులోకి తేవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయానికి ఇన్వర్టర్ వితరణ

**-ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు దారా నగేష్**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని జిల్లా గ్రంధాలయానికి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఇన్వర్టర్ వితరణ చేశారు . ఈ సందర్భంగా అధ్యక్షులు దారా నగేష్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు జిల్లా గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల అవసరాలు నిమిత్తం ఇన్వర్టర్ ను వితరణ చేస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు డి. వరలక్ష్మి దేవి , జి. మణి మృదుల , ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు దారా రమేష్, కొయ్యడా నగేష్ , నరేంద్రుల రుషి కుమార్ , జూలూరి ఆనంద్ , దారా శీను , గణేష్ , కిరణ్ , పాఠకులు పాల్గొన్నారు.

# పెండింగ్ కోర్టు కేసులపై వీడియో కాన్ఫరెన్స్

**-ఎన్.వి.కే.శ్రీనివాస్ డైరక్టర్(పా, ఆపరేషన్స్)**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి అన్ని ఏరియా ల పర్సనల్ , న్యాయ శాఖల అధికారులతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న పెండింగ్ లో గల కోర్టు కేసులపై డైరక్టర్(పా, ఆపరేషన్స్) ఎన్.వి.కే.శ్రీనివాస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం బి.హనుమంత రావు, జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ కవితా నాయుడు , జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డైరక్టర్ పా మాట్లాడుతూ కంపెనీ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా పర్సనల్ డిపార్ట్మెంట్ ల జనరల్ మేనేజర్లు , పర్సనల్, లా విభాగాల అధిపతులకు సంబంధిత సిబ్బందికి ఖచ్చితమైనటువంటి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం వివిధ ఏరియాలలో పెండింగ్ కేసుల వివరాలు పైన ఆరా తీసి వారందరికీ కూడా సలహాలు సూచనల ను సంబంధిత అధికారులకు తెలిపారు. అదే విధముగా అన్ని ఏరియాల కోర్ట్ కేసులకు సంబంధించి వివరాలను పొందు పరచటానికి ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను రూపొంధించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కార్పొరేట్ ఏరియా నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ , ఆర్ సి కె బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం బి హనుమంతరావు, జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ కవిత నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం లు అజయ్ కుమార్, కే.నారాయణ రావు, వైవిఎల్ వర ప్రసాద్, డిజిఎం(ఐటి) హరి శంకర్, డిజిఎం(లా) ప్రదీప్, పర్సనల్ మేనేజర్ సివిఎస్. మూర్తి, బి.రాజగోపాల్ డివై.పిఎంలు ఎల్.తిరుపతి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# అయ్యప్ప స్వామి గుడి ప్రహరీ గోడ నిర్మాణం కొరకు నగదు అందజేసిన గరికపాటి

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని మంచి కంటి నగర్ లో ఉన్న అయ్యప్ప గుడి నిర్మాణం కొరకు షాలిమార్ టూరిస్ట్ అన్సారీ ట్రావెల్స్ బస్సు వారు నవ భూమి పత్రిక విలేకరు గరికపాటి అంజన్ రావు తన వంతు సహాయంగా మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు కు రూ 4 వేలను అందజేశారు. అదేవిధంగా గుడి నిర్మాణం కొరకు దాతలు సాహయ సహకారాలు అందించవలసిందిగా గుడి కమిటీ సభ్యులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో ముప్పారపు సత్యనారాయణ, ఈదర సత్యనారాయణ, వాసిరెడ్డి కృష్ణ ప్రసాద్, గరికపాటి అంజన్ రావు,చిటికెన భాస్కర్,చిలక వీరభద్రం,చిలక వెంకటరామయ్య, కె.వి.రెడ్డి, గురుస్వామి భద్రయ్య, బోళ్ల రమణయ్య, జి వినోద్, కే నాగార్జున, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో అండగా ఉన్న ముస్లిం మైనార్టీలు

ఈ సందర్భంగా నయీమ్ ఖురైషి మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పడడంలో నూటికి 99% మైనార్టీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకే వేసి ప్రభుత్వం ఏర్పడడంలో ముఖ్య పాత్ర వహించారన్నారు. పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి అనేక ఇబ్బందులను పెట్టిన వాటిని ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేశామన్నారు. కష్టపడ్డ వాళ్లను మరిచిపోయి నిన్న మొన్న పార్టీలు మారిన వాళ్లకే ప్రాధాన్యత ఇవ్వడం వాళ్లకే నామినేట్ పదవులు ఇవ్వడం సహించదగ్గ విషయం కాదన్నారు. పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి జల్సాలు చేసుకుని ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరి మరలా జల్సాలు చేయటానికి పునుకుంటున్నారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ను వదిలేసి బయట ఉన్న జిల్లాలో ముస్లిం మైనార్టీలో కాంగ్రెస్ పార్టీకే అండగా నిలబడ్డారు.ఇటీవల విడుదల చేసిన కార్పొరేషన్ పదవుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముస్లిం మైనార్టీలకు అవకాశం ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా కష్టపడ్డ వాళ్ళు ఎవరు?? కష్టపడని వాళ్ళు ఎవరు?? గుర్తించి వాళ్లకు నామినేట్ పదవుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ముస్లిం మైనార్టీ నాయకులకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు కరీం పాషా, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు జానీ, పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ అక్బర్ ,పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖమర్, లక్ష్మీదేవి పల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, టౌన్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దావూద్, అమీరుద్దీన్, అహ్మద్, గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడలపట్ల ఆసక్తి చూపాలి



-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-యువత దుర్వ్యసనాలకు గురికాకుండా క్రీడలపట్ల ఆసక్తి చూపుతూ, క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేటలో 15 రోజుల పాటు నిర్వహించిన టివిఎన్ మెమోరియల్ క్రికెట్ కప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. నారాయణరావుపేట ప్రాంత ప్రముఖులు మేకా త్యాగరాజు, కోళ్ల వెంకటేశ్వర్లరెడ్డి, దేవరకొండ సురేష్, రేగలగడ్డ చంద్రశేఖర్, కొల్లు వెంకటరెడ్డి, యర్రబోతు పుల్లయ్య కరోనా కాలంలో మరణించారు. వారి జ్ఞాపకార్ధం గ్రామస్థులు యర్రబోతు సంతోష్ కుమార్, గుండమల్ల అఖిల్, కాటారపు వంశీల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో విజేతలకు కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం వలన వారు రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా వారికి క్రీడల రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన యువతలో దాగి ఉన్న శక్తి సామర్ధ్యాలు బయటకు వస్తాయని కొత్వాల అన్నారు. ప్రథమ బహుమతి పినపాక కు చెందిన సురేష్ 11 జట్టుకు షీల్డు తోపాటు రూ 20వేలు , రెండవ బహుమతి కల్వరి 11 జట్టుకు రూ 10వేలు నగదు తోపాటు షీల్డు, మూడవ బహుమతి రూ 5వేలు నగదు తోపాటు షీల్డులను కొత్వాల బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శారద, నిర్వాహకులు యర్రపోతు సంతోష్ కుమార్, గుండమల్ల అఖిల్, కాటారపు వంశి, నాయకులు దారా చిరంజీవి, పర్వా సురేందర్ రెడ్డి, ఉండేటి శాంతివర్ధన్, మోదుగు రత్నాకర్, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జె.కె.అహ్మద్ సేవలు అభినందనీయం

- టిఎస్ ఆర్టిసి ఎండి సజ్జనార్

-అహ్మద్‌ను ఘనంగా సన్మానించిన టిఎస్ ఆర్టిసి ఎండి



పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్) - నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు ఎస్.జె.కె.అహ్మద్ సేవలు అభినందనీయమని టిఎస్ ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని బస్ భవన్ లో పాల్వంచ పట్టణానికి చెందిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్‌ను టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పేదలను అహ్మద్ ఆదుకున్న తీరును ప్రశంసించారు.నేతాజీ యువజన సంఘాన్ని స్థాపించి, 30 ఏళ్లగా సమాజానికి నిస్వార్థ సేవలందిస్తున్న అహ్మద్ ధన్యజీవి అని కొనియాడారు.

# ప్రజా పోరాటాలే లక్ష్యంగా పనిచేయాలి

- తెలంగాణ సాయుధ పోరాటాలను వక్రీకరిస్తున్న మతోన్మాదులు
- మల్లు స్వరాజ్యంకు ఘన నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు..
- హాజరైన రాష్ట్ర సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)- ప్రజా వర్గ పోరాటాలే లక్ష్యముగా పని చేయడమే అమరజీవి మల్లు స్వరాజ్యం కు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణ సిపిఎం కార్యాలయములో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మహిళ ఉద్యమ నేత మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.భద్రాచలం పట్టణ సిపిఎం కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన చంద్రరావు భవనంలో నిర్వహించిన సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. భూమి కోసం, భుక్తి కోసం, వ్యక్తి చాకిరి విముక్తి కోసం, సామాజిక న్యాయ సాధన కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడిన అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు.నాటి నైజాం నవాబు దుర్మార్గపు పరిపాలన కు వ్యతిరేకంగా, పటేల్, పట్వారీలు జమీందారులు జాకీర్దారులు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సంఘం పెట్టి, ఎర్రజెండా చేతపట్టి భూస్వాములను, నైజాం రజాకారులను తరిమి కొట్టిన వీర వనిత అని అన్నారు. నిజాం సంస్థానంలో కనీస పౌర హక్కులు విద్య, వైద్య అవకాశాలు శూన్యం, రైతుల మీద మోయలేని పన్నుల భారం, మధ్యయుగాలనాటి ఫ్యూడల్ అణచివేత, అనంతపులి ధాన్యం వసూళ్ళు, రాచరిక రాజ్యం దురాగతాలు, దుర్మార్గాలు సాంఘిక దోపిడీ, ఆర్థిక దోపిడీ, ప్రజల ప్రాణ రక్షణ దుర్మార్గపు పరిపాలన కు వ్యతిరేకంగా నాడు సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం ది కీలక పాత్ర పోషించారని అన్నారు. మహోన్నత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేడు మతోన్మాదులు వక్ర భాష్యాలు చెబుతున్నారని, వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. రానున్న కాలంలో ప్రజా వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించడమే అమర జీవి మల్లు స్వరాజ్యం కు మనమిచ్చే ఘన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కె బ్రహ్మచారి, పార్టీ సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, శాఖ కార్యదర్శి జి నాగలక్ష్మి, మురళీకృష్ణ, ముత్తయ్య, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులు భర్తీ

-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు రమేష్.



దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్) -తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నామినేటెడ్ పదవులు భర్తీలను చేసి పలు శాఖలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు చైర్మన్ పదవులను ఇవ్వడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాకా రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టసుఖాలలో పార్టీ జెండాని భుజస్కందాలపై మోస్తున్న పార్టీ సీనియర్ నాయకులకు చైర్మన్ పదవులు ప్రకటించటం హర్షనీయమన్నారు. ఈ క్రమంలోనే జిల్లా డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పోదెం వీరయ్య కు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ దిశలోనే రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరులు డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ బాబుకు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పించడం హర్షణీయమని అన్నారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు నిచ్చే ఏకై క పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు ఆకాశాన్ని అంటుతాయని తెలిపారు.అంతేకాకుండా జిల్లాలో మూడు నామినేటెడ్ పదవులను ప్రకటించి పార్టీ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి, సహచర మంత్రి వర్గానికి మండలయువజన కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి ధన్యవాదాలు తెలిపారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన గద్దల రమేష్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ మండలం దంతేలబొర ఎస్సీ కాలనీ మాజీ సర్పంచ్ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు గద్దల రమేష్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహనీ హైదరాబాద్‌లో మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ క్రమంలో దంతేలబొర ఎస్సీ కాలనీ మిని హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ తన గ్రామానికి హెల్త్ సబ్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రికి తెలియజేసినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామానికి సబ్ హెల్త్ సెంటర్ ని త్వరలోనే ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రికి గద్దల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# రామవరం ప్రాంతానికి రెండు పూటల సింగరేణి మంచినీళ్లు అందించాలి



-సింగరేణి అధికారులకు సిపిఐ నాయకుల విజ్ఞప్తి

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కార్మిక ప్రాంతాల్లో ఎండాకాల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మంచినీటి ఎద్దడికి ముందస్తు చర్యలు తీసుకొని రెండు పూటలా మంచినీళ్లు అందించాలని సింగరేణి సివిల్ సూపర్వైజర్ శ్రీనివాస్ కి సిపిఐ నాయకులు మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. ఎండాకాలం ని దృష్టిలో పెట్టుకొని రానున్న మంచినీటి ఎద్దడికి ప్రత్యామ్నాయ చర్యల తీసుకోవాలని కోరారు. ముస్లింల పవిత్ర రంజాన్ మాసం, హోలీ, శ్రీరామనవమి తదితర పండుగలను దృష్టిలో ఉంచుకొని రామవరం ప్రాంతానికి రెండు పూటలా మంచినీళ్లు అందించి రామవరం ప్రజల దాహార్తిని తీర్చాలని సింగరేణి అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జములయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు , గిరిజన సంఘం నాయకులు, 11 వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం- మోతిలాల్



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవుల 93 వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు మండలం లోని కొమరం గ్రామంలో మంగళవారం పివైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు వి. మోతిలాల్,జిల్లా నాయకులు జోగా కృష్ణ, తారాచంద్ లు గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో యువకులు విద్యార్థులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సభలను ప్రతి గ్రామంలో వాడవాడలో నిర్వహించాలన్నారు. వారి స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలం అయ్యారన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారని,సమానత్వం, సమసమాజంకోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తారచంద్, మంగ్య,సంతు, శ్రీను మాలు ,కోటు, లక్ష్య, తుడుం శ్రీను, శంకర్, భద్రయ్య,నాయకులు వల్లపుదాస్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి పాస్టర్స్ ఐక్య వేదిక నూతన కమిటీ ఎన్నిక




ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - మండలంలో జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్య వేదిక నూతన కమిటీ ఎన్నిక చంద్రకుంటలోని ఐఎన్ఈసి చర్చిలో గడ్డం రాజరత్నం అధ్యక్షతన ఘనంగా జరిగింది. నూతన కమిటీ లో మండల కమిటీ ప్రెసిడెంట్ మడివి.మోషే, వైస్ ప్రెసిడెంట్ చాప స్టీఫెన్ , సెక్రెటరీ మెచ్చు జాన్ బాబు, జాయింట్ సెక్రెటరీ సోయం ఇస్రాయేలు, ట్రెజరర్ గడ్డం. ఏలియా, సలహాదారులు గడ్డం నతానియే, గడ్డం ఆంధ్రయ్య, వగ్గేల.యేసు బాబు, మడకం బోయజ్ లను ఎన్నుకోవటం జరిగినది.అనంతరం రాజరత్నం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో 20 మండలలో కమిటీలు పూర్తి చేసమని తెలిపారు. మిగిలిన మండల లో త్వరలో పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు బిజ్జ రవిబాబు, జాతీయ జాయింట్ సెక్రెటరీ బందారి జాన్, జాతీయ ముఖ్య సలహాదారి సున్నం సజీవం, గౌరవ సలహాదారి గడ్డం రాజరత్నం, అశ్వరావుపేట నియోజక వర్గ అధ్యక్షులు కురసం . దైవప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఎంపీడీఓ రామకృష్ణ**



పినపాక,సూర్య (మేజర్ న్యూస్) - వేసవికాలంలో ఎండలు మండిపోతూ ఉండడంతో, నర్సరీలలోని మొక్కలను కాపాడుకోవడానికి గ్రీన్ నెట్‌ను ఏర్పాటు చేయాలని కార్యదర్శిలను ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. మంగళవారం మండలంలోని దుగినేపల్లి, చెగొర్ల, జానంపేట లలో ఏర్పాటు చేసిన నర్సరీలని ఆయన పరిశీలించారు. నర్సరీ లలో ఉదయం సాయంత్రం తప్పకుండా నీటిని అందించాలని, మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నర్సరీని కాపాడడంతోపాటు గ్రామంలోని తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆయన కార్యదర్శిలను ఆదేశించారు.అనంతరం దుగినేపల్లి, చెగొర్ల, జానంపేట లో ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అక్కడ గల వంట షెడ్ లను , పరిసరాలు, తరగతి గది నిర్వహణ ను పరిశీలించారు. ఈ సందర్భంలో ఆయన వెంట ఏపీవో వీరభద్ర స్వామి, స్థానిక సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి

**-నివాళులర్పించిన సీపీఎం నాయకులు.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లుస్వరాజ్యం ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని ఇల్లందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం ఇల్లందు మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం 14 ఏండ్ల వయసు లో తుపాకీ పట్టిన వీర వనిత మల్లు స్వరాజ్యం అన్నారు. నైజాం సర్కారును విసునూరు దేశముఖ్ లను గడగడలాడించిన వీరనారి మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. కమ్యూనిస్టుల వీరోచిత పోరాటం ద్వారా తెలంగాణలో లక్షల ఎకరాల జమీందారు, జాగిర్దారు,భూస్వాముల భూములను పేదలకు పంచిన కమ్యూనిస్టులలో మల్లు స్వరాజ్యం పాత్ర ముఖ్యమైనదని అన్నారు. రాష్ట్రంలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి అనేక సంవత్సరాలు పాటు బడుగు బలహీన పేద వర్గాలకు సేవ చేసిన దేశభక్తురాలు మల్లు స్వరాజ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్,మన్యం మోహన్ రావు, నల్లి నర్సయ్య, రమేష్, వెంకన్న, నీలరాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా దావూద్ ఎన్నిక




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం టౌన్ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎండి దావుద్‌హోఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.డిసిసి ప్రెసిడెంట్ పోదెం వీరయ్య ఆదేశాలమేరకు డిసిసి మైనారిటీ అధ్యక్షుడు మహమూద్‌ఖాన్, వైస్ ప్రెసిడెంట్ కరీం పాషా సోమవారం రాత్రి అధికారిక ప్రకటించారు. నియామక పత్రాన్ని పొదెం వీయయ్య క్యాంప్‌కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు,టీపీసీసీ సభ్యుడు ఏ బ్లాక్ మెంబర్ జెబి శౌరి, మైనారిటీ నాయకులు ఎండి గౌస్ షకీల్ యాకూబ్ అస్లం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దావుద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ కోసం శ్రమించే వారికి ఎప్పుడూ పార్టీ సందర్భాన్ని బట్టి సముచిత స్థానం కలిపిస్తుందని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మైనారిటీ వర్గాల ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. ఎల్లవేళలో కార్యకర్తలకు, మైనారిటీలకు అందుబాటులో ఉండి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, డిప్యూటీ సిఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర సివిల్ పి నాయకుడు, తుమ్మల నాగేశ్వరరావు , వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి త ఎమ్మల నాగేశ్వర్‌రావు, రెవెన్యూ, సమాచార, భవన నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస రెడ్డి, రాజ్యసభ ఎంపి, ఏఐసిసి మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరికి, రాజ్యసభ ఎంపి రేణుకాచౌదరికి, పార్టీ అగ్రనాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దావుద్ నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కమ్యూనిటీ హాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

**-ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని రామవరం కమ్యూనిటీ హాల్‌లో ఓపెన్ స్టేజ్ , షెడ్లు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు.మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును రజాక్ జి.ఎం కార్యాలయంలో కలిసి మాట్లాడారు. రామవరంలోని కమ్యూనిటీ హాల్లో డైనింగ్ హాల్ ను ఎత్తు లేపడం, టైల్స్, డైనింగ్ హాల్ చుట్టూ మెష్, కుకింగ్ హాల్ చుట్టూ మెష్ ఏర్పాటు చేయాలన్నారు. డైనింగ్ హాల్, కుకింగ్ హాల్ లో కోతులతో ఇబ్బందికరంగా ఉండడంతో మెష్, డోర్లు తప్పనిసరి బిగించాలని, హాల్ లోపలి భాగంలో ఫాల్ సీలింగ్, పాత్ టైల్స్, మెయిన్ గేట్ ముందు ఆవులు రాకుండా రైలింగ్, రౌండ్ గేట్ త్వరలో ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే రోజులలోఎక్కువ శు భకార్యాలు ఉండడం వల్ల ఉద్యోగుల కుటుంబ సభ్యుల శుభకార్యాలకు, పెళ్లి, రిసెప్షన్లకు ఇబ్బంది కలగకుండా త్వరగా పూర్తి చేయించాలని కోరారు. జి.యం స్పందిస్తూ ఎ.జి.ఎం, (సివిల్) రామకృష్ణ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, వారు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## వలస ఆదివాసి గ్రామంలో సమస్యలు పరిశీలించిన ఎంపీఓ

**- సమస్యలు పరిష్కరిస్తానన్న ఎంపీఓ**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం టేకులపల్లి గ్రామంలో పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు మంగళవారం పర్యటించి, అక్కడ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సుమారు ఐదు కిలోమీటర్లు కాలినడకన నడుస్తూ గ్రామాన్ని ఎంపీఓ చేరుకున్నారు. టేకుల గూడెం గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నదని, చెలిమ ద్వారా నీటిని తెచ్చుకుంటున్న పరిస్థితి నెలకొన్నదని గమనించారు. వలస ఆదివాసి గిరిజనులు పడుతున్న కష్టాలను స్వయంగా ఆయన చూశారు. ఇంతవరకు తమ గ్రామానికి వచ్చిన అధికారి లేదంటూ గ్రామస్తులు ఆయనను అభినందించారు. చలిమ పరిసర ప్రాంతంలో నీరు నిలవ ఉండేలా వరలను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి నీరు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. టేకులపల్లి గ్రామంలో బోర్ తీయడానికి ఫారెస్ట్ పర్మిషన్లు అడ్డు వస్తున్నాయని దీనిపై సంబంధిత అటవీ అధికారులను, పిఓను కలిసి ఈ ప్రాంత సమస్యను విన్నవిస్తామని ఎంపీఓ తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న అంగన్వాడి పాఠశాలలను పరిశీలించారు. 5 కిలోమీటర్లు నడిచి వస్తు ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్వాడి టీచర్ చంద్రకళను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సెక్రటరీ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- పదవ తరగతి పరీక్షలు ఈనెల 18 సోమవారం నుండి ప్రారంభమవుగా మంగళవారం హిందీ పరీక్ష జరుగుతున్న సందర్భంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పరీక్షల విభాగం కమిషనర్ మాధవరావు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసారు. అనంతరం జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఇల్లందు మెయిన్ రోడ్ హై స్కూల్, చలసముద్రం ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరుగుతున్నాయని ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు, మెయిన్ రోడ్ హై స్కూల్ సూపరెంటెంట్ టీవీఆర్ఎస్ స్వామి తెలిపారు.

# ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలి





ఫ్లయింగ్ స్క్వాడ్,ఎన్ ఎస్టీ బృందాలు పూర్తి స్థాయిలో వారి విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, ఏఆర్ఓ, డిఎస్పీ, ఏసీపీ, నోడల్ అధికారులతో లోక్ సభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న స్క్రూట్నీ ఏప్రిల్ 29 వరకు అభ్యర్థుల ఉపసంహరణ ఉండగా, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ఆయన అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏ ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేసింది అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరా ల ఏర్పాటు వందశాతం చేయాలని, పోలీసుల నివేదిక మేరకు పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారిచేయాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకేచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, రిషిప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సి విజిల్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒక సెక్టార్ లో గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాలుండే విధంగా మరో 10 అదనపు సెక్టార్లు ఏర్పాటుచేశామన్నారు. ఒక పోలింగ్ కేంద్రం ఒకటి కంటే ఎక్కువ సెక్టార్లలో ఉండకుండా చూడాలన్నారు. 85 సంవత్సరాలు పై బడిన వారికి, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నగదు, లిక్కర్, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్ కు 102 కూడా ఉపయోగించాలన్నారు. సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మార్గదర్శకాల మేరకు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపిఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు గణేష్, శ్రీనివాస్, మధు, డిసిఓ మురళీధర్ రావు, ఐటి అధికారి సాయి కుమార్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కే. శ్రీరామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జిల్లాలో త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివో, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో త్రాగునీటి సరఫరా పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో పట్టణ ప్రాంత పరిధిలో 804 బోర్లు, 151 పంప్ లు పనిచేస్తున్నట్లు, గ్రామీణ ప్రాంత పరిధిలో 1627 బోర్లు, 7199 పంప్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వనరులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, సిపిఓ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

**-25 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసిన అధికారులు**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** జిల్లాలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కస్తాల సత్యనారాయణ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రామన్నపేటలో బెల్ట్ షాపు లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 19,628 రూపాయల విలువగల 25 లీటర్ల మద్యాన్ని ఫ్లయింగ్ అధికారులు సిజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కస్తాల, సత్యనారాయణ ఎక్సైజ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కల్వరి గిరికొండకు పాదయాత్రగా లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు





పాదయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కల్లూరు మార్చి19(సూర్య న్యూస్):**ఉపవాస దీక్షలో భాగంగా కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు మంగళవారం చర్చి ఫాదర్ సురేష్ జోష్, ఫాదర్ ఆనంద్, ఫాదర్ విజయ్ ఆధ్వర్యంలో కల్లూరు నుండి పులయ్య బంజర,లోకవరం గ్రామాల మీదుగా కల్లూరు గుట్టలపై వెలసిన సిలువ మ్రాను వద్ద కు పాదయాత్రగా వెళ్లి కొండ పై ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని సంఘస్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై వెలిసిన శిలువ మ్రను వద్ద ప్రతి ఒక్కరు మోకరిల్లి ప్రార్థన నిర్వహించి,కొవ్వొత్తులు వెలిగించి పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. భక్తులు వారి కుటుంబ సభ్యుల సమస్యలను ఆశిలువ మ్రాను ముందు ఉంచి ప్రార్థన నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మట్టారాగమైదయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, క్రైస్తవులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి,ఆళ్ళకుంట నరసింహారావు, ఏనుముల రాము, దామల రాజు జ్యోతి, గోపిరెడ్డి, ఏనుగు సత్యంబాబు, తేళ్ళూరి లాలయ్య,కాంతారావు, మట్టా రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ వాహనంను తనిఖీ చేయాలి

**పాలేరు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వేణుమనోహార్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ప్రతీ వాహనం ను క్షుణ్ణంగా తనీఖీ చేయాలని పాలేరు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి జీ.వేణుమనోహార్ సూచించారు. మండలం లోని పలు గ్రామాలలో మంగళవారం పలు వాహానాలను తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సజావుగా సాగేందుకు ఏ ఒక్క వాహనం ను వదిలేదు లేదని అన్నారు. ఎంతటి వారైనా సరే వాహనాలు తనీఖీ చేయాల్సిందేనని అన్నారు. ఎక్కడైనా వాహనాలలో నగదు, ఆభరణాలు ఇతరత్రా వస్తువులు. ఎన్నికల తాయిలాలు తరలిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. వాహన తనీఖీలకు యజమానులు సహకరించాలని కోరారు. పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారి సురేందర్రెడ్డి. నేలకొండపలి ఎస్సై తోట నాగరాజు, ఎఎస్పి కోడేత్రాచు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాధ మృతి చెందిన బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లిమార్చి19 )గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి మండలం పోలంపల్లికి చెందిన తేజావత్ రవికుమార్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ క్వింటా, టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మంగళవారం పోలంపల్లి గ్రామానికి సందర్శించిన కాంగ్రెస్ నాయకులు రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అందించిన బియ్యంను కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ రాంమూర్తి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, నాయకులు గుగులోత్ కళ్యాణ్, నవీన్, రాంజీ, గోపాల్, వినోద్, వినాయక్, లక్ష్మన్, ధోనీ, రాంసింగ్, ఠాకూర్, వీరన్న, బాధిత కుటుంబ సభ్యులు తేజావత్ లాల్‌సింగ్, దళ్‌సింగ్, భాను, ధన్‌రాజ్, జ్యోతి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం ఘటన పై జిల్లా కలెక్టర్ సీరియస్

**ముగ్గురు పై కేసు నమోదు చేసిన పోలీసులు**

**మైనర్ బాలిక ను ఖమ్మం బాలల సదన్కు తరలింపు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మైనర్ బాలిక ను వివాహం చేసుకున్న ఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ముగ్గురు పై కేసు నమోదైంది. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం కు చెందిన కృపానందు అనే యువకుడు ముదిగొండ మండలం లోని కమలాపురం గ్రామానికి చెందిన మైనర్ బాలిక ను నేలకొండపల్లి చర్చిలో ఫిబ్రవరి లో వివాహం చేసుకున్న ఘటన ఆలస్యం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది. అందుకు సంబంధించిన వారి పై కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా చైల్డ్ హెల్ప్ లైన్ వారు సమాచారం మేరకు తిరుమలాయపాలెం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి గువ్వలగూడెం లో క్షేత్రస్థాయిలో విచారించారు .విచారణలో మైనర్ బాలికను వివాహం చేసుకున్నట్లు విషయం నిర్ధారణ అయింది. దీంతో మైనర్ బాలికను వివాహం చేసుకున్న యువకుడుతో పాటు పెళ్లి పెద్దగా వ్యవహరించిన వ్యక్తితో పాటు పెళ్లి చేసిన చర్చి ఫాదర్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట నాగరాజు తెలిపారు. కాగా పెళ్లి చేసుకున్న మైనర్ బాలికను ఖమ్మంలోని బాలల సదన్ కు తరలించారు.

# జాతీయస్థాయి హ్యాండ్ బాల్ రిఫరీగా వరికుటి మోహాన్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న 45వ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ రెఫ్రిగా ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామ నివాసి అయిన వరికుటి మోహన్ జాతీయస్థాయిలో న్యాయ నిర్ణీతగా వ్యవహరించున్నాడు . ఇట్టి విషయాన్ని హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ తెలంగాణ స్టేట్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్యామల పవన్ కుమార్ మరియు తెలంగాణ రాష్ట్ర రిఫరీ బోర్డ్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తెలియజేయడం జరిగింది . గత 20 సంవత్సరాలుగా పలుమార్లు జాతీయ స్థాయిలో రిఫరీగా మరియు జాతీయస్థాయి పోలీస్ క్రీడలలో న్యాయ నిర్ణయితగా వ్యవహరించి ఎన్నో ఉత్తమ అవార్డులు పొందినటువంటి వరికుటి మోహన్ ని ఖమ్మం జిల్లా సీనియర్ క్రీడాకారులు మరియు అసోసియేషన్ సంఘాలు మరియు పే బ్యాక్ సొసైటీ సభ్యులు జంగా లక్ష్మణరావు , కనకయ్య , జైపాల్ , శ్రీనివాసరావు , జర్నలిస్టు వేణుగోపాలరావు మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేయడం జరిగింది .




# దొరికిన దొంగలు- వదిలిన గ్రామస్తులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** సేవాలాల్ మేరమ్మయాడి దేవాలయంలో పడ్డ దొంగలను పట్టుకొని చేతులార వదిలేసిన సంఘటన మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని అమ్మపాలెం, రాజ్యతండా గ్రామాల మధ్య గల గిరిజనుల ఆరాధ్యదైవంమైన సత్ శ్రీ సేవాలాల్ మేరమ్మయాడి దేవాలయం ఉన్నది. చిత్తుకాగితాలు వేరుతున్నట్లు గా ముగ్గురు పెద్దవాళ్ళు, ముగ్గురు చిన్నపిల్లలు గ్రామంలో తిరిగి మధ్యాహ్నం సమయంలో దేవాలయం వద్దదకు చేరుకొని వీరిలో పరిసర ప్రాంతాలలో పరిశీలిస్తూ మగపిల్లవాడు గ్రిల్ వెక్కి లోపలికి వెళ్లిన తను ధ్వజ స్తంభం గంటలు, కడ్డీలు, గుడి గంటలు, పూజసామాగ్రిని దొంగిలించి వెళుతున్న క్రమంలో అనుమానం వచ్చిన గ్రామస్తులు వారి వద్ద ఉన్న వస్తువులు చూడగా దొంగతనం జరిగిందని ఖమ్మం లోని కాలవొడ్డు ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. దొంగలకు దేహశుద్ధి ఇట్టి విషయంపై 100కి డైల్ చేసి చెప్పిన ఎవ్వరు స్పందించక పోవడంతో మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఉంచుకొని చేతులార దొరికిన దొంగలను వదిలేశామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెత్తకాగితలు వేరుకుంటున్నామని గ్రామాలలో తిరిగే వారిపై అప్రమత్తంగా ఉండాలని, తలుపులు తీసి ఉన్న ఇంట్లో జొరబడి ఇత్తడి బకిట్లు, విలువైన వస్తువులు తమ వెంట తెచ్చుకున్న సూపర్ చంచిలో వేసుకొని పోతున్నారని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

# సీ ఏ ఏ అమలు, కవిత అరెస్ట్ : బిజేపి ఎన్నికల వ్యూహం

**బి ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ యం డి. షఫీ యు జమ**



దేశవ్యాప్తంగా సీ ఏ ఏ అమలు కూ శ్రీకారం , తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత అరెస్టు , వీటి కన్న ముందు ఎన్నికల బాండ్ ... వ్యవహారం నేపథ్యాన్ని పరిశీలిస్తుంటే.. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం మేరకు ఇదంతా రాజకీయ ఎన్నికల వ్యూహం. ఇదిలా ఉండగా గత నాలుగు సంవత్సరాల క్రితమే తొలిసారిగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్ అర్ సి పై ప్రకటన చేసినప్పుడు దేశ విదేశాల వ్యాప్తంగా చెలరేగిన ఆందోళనలు ముఖ్యంగా షాహిన్ భాగ్ వేదికగా ముస్లిం మహిళలు చేసిన నిరసన కార్యక్రమాలు అందరికీ గుర్తుండే ఉంటాయి. నేడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. కారణం స్పష్టం.. రేపటి నుండి రంజాన్ ప్రారంభం కాబోతున్న సందర్భంగా సిఏఏ నోటిఫికేషన్ జారీ కావడం.. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఆందోళనకు, నిరసనలకు దూరంగా రోజా లకు ప్రత్యేక నమాజులకు దగ్గరగా ఉంటుంటారు. కాబట్టి , సీఏఏ పై ఎలాంటి ప్రతికూల ప్రకటనలు, ఆందోళనలు, నిరసనలు కనిపించడం లేదు. పైగా.. ఎన్నికల సందర్భంగా మత రాజకీయాలకు పాల్పడటం బిజెపికి అలవాటే.. ఈసారి కూడా ఈ ప్రణాళిక తోనే సిఏఏ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అందరూ అర్థం చేసుకున్నారు. అందుకే మౌనంగా ఉన్నారు. కాగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితను ఎన్నికల ముంగిట అరెస్టు చేయటం కూడా ఎవరు సీరియస్ గా తీసుకోవడం లేదు. ఇందులో బీజేపీ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని సంకేతనాలే కనిపిస్తున్నాయి. నిజంగా బిజెపికి కవిత అరెస్టు పట్ల చిత్తశుద్ధి ఉండుంటే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కవితను అరెస్టు చేయాల్సింది. అలాకాకుండా ఈ ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్.. ముందర కవితను అరెస్టు చేయడం కేవలం రాజకీయ ఎన్నికల వ్యూహం గానే పరిశీలతలతో పాటు బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కూడా భావిస్తున్నారు. సుప్రీంకోర్టు ఒత్తిడితో ఎన్నికల బాండ్ వ్యవహారం తెర ముందుకు రావడం అందులో భారతీయ జనతా పార్టీ ఎక్కువగా లబ్ధి పొందటం.. దానితోపాటు ఎక్కడెక్కడా , ఎవరెవరిపై .. ఈ డి, సీబిఐ దాడులు జరిగాయో... ఆయా కంపెనీలు ఆయా వ్యక్తులు ఎక్కువగా ఎన్నికల బాండ్లను బిజెపి పేరిట కొనుగోలు చేశారని... కనిపిస్తున్న లెక్కలపై ఆందోళన చెందుతున్న భారతీయ జనతా పార్టీ ఈ వ్యవహారాన్ని ప్రజల దృష్టి నుండి మరల్చడానికే.. ఓవైపు సిఏఏ మరోవైపు కవిత అరెస్ట్ ప్రహాసనాలను ప్రారంభించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ప్రతి పార్టీని పాటు చీల్చడం తో పాటు అనేక వ్యవస్థలపై తన నిరంకుశత్వం , నియంతృత్వ వైఖరి అవలంబించడం వల్లనే సుప్రీం ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ ఎన్నికల బాండ్ వ్యవహారంలో ఎస్బిఐ ... పాలక పక్షాన్ని కాపాడుతున్న తీరు తెన్నులను ఈ ఉదాంతం చక్కని ఉదాహరణగా నిలిచిపోతుంది. దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ప్రముఖ వ్యాపార దిగ్గజాలైన అంబానీ ఆదాని పేర్లు.. ఎస్బిఐ జారీ చేసిన వివరాలలో కనిపించకపోవడం .. ఎస్ బి ఐ ఎంత పారదర్శకంగా వ్యవహరిస్తుందో ఇట్టే అర్థమవుతుంది. ప్రజాస్వామిక దేశాలలో ఏ వ్యవహారం అయినా పారదర్శకంగా ఉండటం ఆయా పాలకుల పార్టీల చిత్తశుద్ధికి, పారదర్శకత్వం కు తార్కరణంగా ఉంటుందని విషయం అందరికీ తెలిసిందే. కొన్ని దేశ అంతర్గత భద్రత కు సంబంధించిన విషయాలు మినహాయిస్తే ప్రతి విషయం ప్రజలకు జవాబుదారీగా ఏ ప్రభుత్వమైనా.. ఏ పాలకులైన ఉండాల్సిందే. 2014 తర్వాత బిజెపి పరిపాలనలో ప్రతిదీ దేశ భద్రతకు, విదేశీ పాలసీలకు అనుగుణంగా మారుస్తూ... ప్రతిదీ అడగడం.. తప్పుగా నేరంగా భావించబడుతోంది. ఇక దేశవ్యాప్తంగా సి ఏ ఏ అమలు , కవిత అరెస్టు వ్యవహారం , ఎన్నికల బాండ్ ఉదంతం ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బూమ రాంగ్ లా పరిణమించిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇది నిజమా ? కాదా అనేది జూన్ మొదటి వారంలో మనం తెలుసుకోగలం. అప్పటివరకు ఎవరి ఆలోచనలు.. ఎవరి అభిప్రాయాలు.. ఎవరి విశ్లేషణలు వారివే. కొస మెరుపు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె కవిత అరెస్ట్ అనంతరం ఓ బిజెపి కార్యకర్త ... స్పందన. ". ఇప్పుడు చెప్పండి.. బిజెపి బీఆర్ఎస్ ఒకటి అన్నారు.. చూశారా కవితను అరెస్టు చేసాం.." ఇది చదివి అనేకమంది నవ్వుకుంటున్నారు.

# రోజుకో పార్టీ మారే నాయకులను పార్టీలో చేర్చుకోము

**అవినీతి మరకలు ఉన్న టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోము..**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ ప్రకాష్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లిమార్చి19)బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పథకంలో పెద్ద దళారులుగా వ్యవహరించిన దళితులకు సోదరులకు అన్యాయం చేసిన దళారులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోబోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ అన్నారు.పొరపాటున టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే నాకు అవినీతి మరకలు అంటుకుంటాయని ఆయన అన్నారు.సింగరేణి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ అధ్యక్షతన మండల ముఖ్య నేతల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికల గురించి జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ,అవినీతికి పాల్పడిన నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తి ఉండదని,అలాంటి తప్పుడు పని కాంగ్రెస్ చేయదని మండల కాంగ్రెస్ పార్టీ తేల్చి చెప్పిందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి శతవిధాలా ప్రయత్నించిన కొందరు బిఆర్ఎస్ నాయకులు, అదేవిధంగా ఆ పార్టీలో ఉండి దళిత బంధు,బీసీ బంధు వంటి పథకాల్ని ఆసరా చేసుకుని పేదల వద్ద డబ్బులు వసూలు చేసిన అక్రమార్కులు కొందరు,నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నారని,అయితే అలాంటి వారికి కాంగ్రెసులో చోటు ఇవ్వొద్దన్నారు. ఇతర పార్టీలో ఉన్న వారు ఎవరైనా నీతి, ధర్మం,నిజాయితీ ఉన్నవారిని తమ పార్టీలో చేర్చుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత సమాజాన్ని కోరుతోందని కోరుకుంటుందని,అందుకే ఏ కళంకం లేని వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు కొన్ని సంవత్సరాలుగా పార్టీ విధేయులుగా ఉండి,మండల కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సహకరించిన నాయకుల సలహాలు, సూచనలు స్వీకరిస్తూ



ఐక్యతతో పనిచేసే వాళ్ళకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గేట్లు తెరిచి ఉంటుందన్నారు. ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోనికి వచ్చే వ్యక్తులు మండల కాంగ్రెస్ ముఖ్య నేతల సలహాలు పరిగణలోకి తీసుకొని పార్టీలోకి ఆహ్వానిస్తే బాగుంటుందని తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఇటీవల పలు సందర్భాలలో మాట్లాడుతూ ఆయా మండలాల స్థానిక అభిప్రాయాలకు అనుగుణంగా చేరికలు ఉంటాయని పేర్కొన్న విషయం విదితమే. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులలో అమలులోకి తెచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి,అర్హులకు ఎవరికైనా గ్రామాలలో వర్తించకుంటే ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో కార్యాలయానికి లబ్ధిదారులను తీసుకొని వచ్చి ఆ పథకాలు వర్తింపజేసేలా పాటుపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హతొలారి చంద్ర ప్రకాష్,ఎస్టీ సెల్ అద్యక్షుడు గోపాల్ నాయక్,మైనారిటీ సెల్ అధ్యక్షులు హతౌజుద్దిన్,ఎస్సీ సెల్ అద్యక్షుడు హమోదరి టోనీ,సొసైటి డైరక్టర్ హహీరాలాల్,జిల్లా ఎస్టీ సెల్ నాయకులు భీముడు నాయక్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు,మల్లెల నాగేశ్వరరావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు హావినోద్ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు హర్ష నాయక్ ,మైనారిటీ సెల్ జిల్లా నాయకులు షబ్బీర్,మైనారిటీ సెల్ నియోజకవర్గ నాయకులు హాషేరు ,సీనియర్ నాయకులు సురేందర్ మనియార్, సట్టు వీరభద్రమ్,సముద్రాల వీరన్న, పాటి నర్సయ్య, బోడా సేట్రం,చాంద్ పాషా, హచు, ఈరు, బావ్ సింగ్,వినోద్,హెమ్ల నాయక్,వీరన్న,మల్లేష్ యాదవ్, గమిడి నరసింహరావు, శ్యామ్,కళ్యాణ్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు విద్యార్థిని గైర్హాజరు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** పది పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. మంగళవారం జరిగిన హిందీ పరీక్షకు బోనకల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని గైర్హాజరయ్యింది. పరీక్షల నిర్వహణకు మూడు కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 412 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. జానకిపురం బోనకల్ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరుకాగా, రావినూతల పరీక్ష కేంద్రం నుండి ఒక విద్యార్థిని గైర్హాజరయింది. 411 మంది మాత్రమే హిందీ పరీక్షకు హాజరయ్యారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



**మధిర మేజర్ న్యూస్ :** ఆర్ఎంపి డాక్టర్ గోపి పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహొన్నతమైన అన్నదానం కార్యక్రమం ను వారి కుటుంబ సభ్యులక సమేతంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న గోపి కి అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జావేద్‌కు సముచిత స్థానం కల్పించాలి

**డిసిసి అధ్యక్షులకు విద్యార్థి యువజన నాయకులు వినతి**



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**గత వారంలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ జావేద్ కు చోటు దక్కకపోవడం బాధాకరమని విద్యార్థి యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా జావేద్ తనదైన శైలిలో అధికార పార్టీపై విమర్శలు, ఆరోపణలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే, అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారని, కేసులు బెదిరింపులు లను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గకుండా బలమైన కాంగ్రెస్ గొంతును వినిపించారని గుర్తు చేశారు. అలాంటి నికార్సైన నాయకులను పార్టీ గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై బీఆర్ఎస్ చేసిన కుట్రలను సైతం ఎలా ఎదుర్కున్నారో జిల్లా అధ్యక్షునిగా మీకు తెలియంది కాదని అలాంటి కష్టాన్ని సైతం పంటి బిగువున పెట్టుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్ట నష్టాలు పడ్డారని తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టాన్ని గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ సీటు ఇస్తారేమో అని ఆశించిన తనకి మున్ముందు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆశపెట్టి నామినేటెడ్ పదవుల్లోనూ ఆయన సేవలు గుర్తించకపోవడం దారుణమని అన్నారు. పార్టీలో ఎప్పటి నుండో పని చేస్తూ పార్టీకే కట్టుబడి ఉన్న నాయకులను గుర్తించి వారికి సరైన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ యువజన విద్యార్థి నాయకుల తరపున తదుపరి కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# విజయవంతమైన ఈయు మహాసభలు

**21 తీర్మానాలను ఆమోదించిన మహాసభ**

**వివరాలను వెల్లడించిన ఆహ్వాన సంఘ నాయకులు**

**ఖమ్మం సూర్య ప్రతినిధి:** ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలు ఈనెల 16, 17 తేదీలలో ఖమ్మంలో అత్యంత విజయవంతంగా జరిగాయని ఆహ్వాన సంఘ కోశాధికారి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పి. రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 97 డిపోలు ఉండగా 95 డిపోల నుంచి రాష్ట్ర మహాసభకు ప్రాతినిధ్యం లభించిందని వారు తెలిపారు. మంగళవారం జరిగిన ఆహ్వాన సంఘ సమావేశం మహాసభల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా అప్పారావు, రమేష్ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆర్టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన చర్చలో 80 మంది పాల్గొన్నారని చర్చల అనంతరం పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని తీర్మానించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణికుల సంఖ్య పెరగడంతో అందుకు అనుగుణంగా సిబ్బందిని, బస్సుల సంఖ్యను పెంచాలని, అన్ని విభాగాలకు సంబంధించి రిక్రూట్ మెంట్ చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. కొత్త బస్సులతో పాటు సిబ్బంది నియమాకం త్వరితగతిన జరపాలని లేకుంటే పెరిగిన ప్రయాణికుల సంఖ్య కారణంగా ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మానసిక, శారీరక ఇబ్బందులతో అనారోగ్యం పాలవుతున్నారని ప్రభుత్వం సత్వరం దీనిపై చర్యలు తీసుకోవాలని తీర్మానించినట్లు అప్పారావు, రమేష్ లు తెలిపారు. ఫిట్మెంట్ విషయంలో, హెచ్ఎస్ఏ విషయంలో పునః పరిశీలన



చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ఎంప్లాయీస్ యూనియన్ పక్షాన వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని స్పందించని పక్షంలో ఆందోళన తప్పదన్నారు. అన్నింటికి మించి ఆర్టిసి కార్మికులు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన అసోసియేషన్ల ద్వారా సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించాలని మహాసభ తీర్మానించినట్లు తెలిపారు.

**హెచ్ఆర్ఏ ప్రకటనకు ఈయు ఖండన :**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల హెచ్ఆర్ఏ విషయంలో తప్పుదారి పట్టిస్తుందని అప్పారావు, రమేష్ లు ఆరోపించారు. జీవో నెం.53 ప్రకారం హెచ్ఎస్ఏను సవరించినట్లు ప్రభుత్వం చెబుతుందని కానీ 53 జీవో ప్రతిపాదన నాడు ఫిట్మెంట్ వ్యవహారం చర్చకు రాలేదన్నారు. 2017 వేతన సవరణ జరిగినప్పుడు హెచ్ఎస్ఏ విషయంలో పెరిగిన వేతనాల ప్రకారం నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నాయని వారు తెలిపారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం డిపో కార్యదర్శి బుచ్చిబాబు, పలువురు ఆహ్వాన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పండితాపురంలో స్వామి వారి ఉత్సవాల మహోత్సవ కార్యక్రమం

**పండితాపురంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవము ను ప్రారంభించిన టిపిసిసి కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్ బోడేపూడి విఠల్ రావు**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మంగళవారం నుండి 22వ తారీకు వరకు పండితాపురంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమం మరియు జాతర కార్యక్రమం సందర్భంగా ఈరోజు దేవాలయం ను తోరణాలంకరణ చేసి, స్వామి వారికి విశేష అలంకరణ చేసి ఉదయం 8 గంటలకు స్వామివారిని జయ జయ ధ్వానాల మధ్య వేద పండితుల మంత్రోచ్ఛారణల తో పెండ్లి కుమారు ని చేయు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి విఠల్ రావు కు కొమ్మనేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్త బృందం ఘన స్వాగతం పలికారు. వీరికి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనం పలికారు. కాకతీయుల కాలం నాటి అతి పురాతనమైన ఈ దేవాలయంకు ఎంతో విశిష్టత ఉన్నదని, ఈ దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని, దీన్ని ప్రభుత్వ దృష్టి లో పెడతామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగే జాతర కార్యక్రమాన్ని రాం రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఈ నాలుగు రోజులపాటు గ్రామీణ క్రీడలైన ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు, లాంటివి పెద్ద ఎత్తున జరిగేవని అలాంటి కార్యక్రమాలను తిరిగి చేపట్టే విధంగా కృషి చేస్తామని పలికారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మయ్య,మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహా నాయక్,, మేకపోతుల మహేష్ ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, చాకలి రాములు నాగండ్ల జగ్గయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్,దొడ్ల వేణు, తోటకూరి భద్రయ్య, అంబడిపూడి వెంకటయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, బండి లక్ష్మీనర్సు, బండి ఎల్లయ్యబండి వీరబాబు, తురక బిక్షం, దేరంగుల తిరపయ్య బొమ్మగాని నిపిచ్చయ్య కొమ్మినేని శ్రీనివాసరావు, మొగిలి శ్రీను బానోత్ వీరనాగులు బత్తుల వీరబాబు జలగం శ్రీను తొండల ముత్తయ్య, జన్నారపు లింగయ్య, చల్ల మల్లయ్య, చల్ల వెంకన్న, బొగ్గారపు రామచంద్రయ్య, గుంటుపల్లి వెంకట్రావు, తిరుమల కొండ బాబు, బద్దల శేఖర్, పల్లె ఉపేందర్, అంబడిపూడి రంగయ్య, బానోత్ నాగేంద్రబాబు, గుగులోతు రవి మరియు కొమ్మి నేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్తజనం బృందం, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# అక్రమ మద్యాన్ని సీజ్ చేసిన అధికారులు



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలో మంగళవారం పలుచోట్ల అక్రమ మద్యం సీజ్ చేయడమైనది. ఈ సందర్భంగా అధికారులు ఖమ్మం నగరపాలక సంస్థ రామన్నపేట వద్ద రూ. 19,628 ల విలువైన, దానవాయిగూడెం వద్ద రూ. 18,469 ల విలువైన, గోపాలపురం వద్ద రూ. 4,681 ల విలువైన అక్రమ మద్యం పట్టుకొని సీజ్ చేయడం జరిగింది.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్న రెవిన్యూ అధికారులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలోని మున్నేటి రేవు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవిన్యూ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆదేశాల మేరకు మండల గిర్దావర్ రమాదేవి విధుల్లో భాగంగా రేవు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల ద్వారా పట్టుకున్నారు. అట్టి ఇసుక ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతుల ద్వారా ఒక కూపన్ కు ఒక ట్రిప్పు మాత్రమే ఇసుక తోలకాలు జరుపుకోవాలని, అదనంగా తోలకాలు జరిపితే చర్యలు తప్పవని అన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందే

**సబ్ ఇన్స్పెక్టర్ తోట నాగరాజు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎన్నికల నిబంధనలు వ్యాపారులు ఖచ్చితంగా పాటించాల్సిందేనని నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం వివిధ వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ దుకాణంలో జరిగే లావాదేవీల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఆన్లైన్ బదిలీల విషయం లో లీగల్ గా ఉండాలని అన్నారు. లేని పక్షంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లేనని పేర్కొన్నారు.రూ.50 వేల దాటితే అందకు సంబంధించిన బిల్లులను నోడల్ ఆఫీసర్లు తెలియజేయాలని సూచించారు.బ్యాంకుకు వెళ్లే సమయంలో డిపాజిట్ల చేసే సమయంలో అధారాలు పక్కాగా ఉండాలని అన్నారు.ఎన్నికల నియమావళిని తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.అదే విధంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతీ దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా అనుమానితంగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో ఏఎస్ఐ కోడె త్రాసు వ్యాపార సంఘాల ప్రతినిధులు రేగూరి హనుమంతరావు,దోసపాటి శేఖర్,మాటూరి సుబ్రహ్మణ్యం,వల్లాల రాధాకృష్ణ,గూడవల్లి బ్రహ్మం, ప్రవీణ్ కుమార్, చిన్న నాగభద్రయ్య,ఖమ్మం కాంతారావు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

**సూర్య ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం టూ టౌన్ పోలీసులు రాపర్తి నగర్ ఏరియా లో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద నలుగురు వ్యక్తులు గంజాయి పొట్లాలతో ఉండగా మంగళవారం వారిని పట్టుకున్నారు.శీలం రవి (23) దానవాయి గూడెం, ఖమ్మం. పెండ్రా వరుణ్(19) దానవాయిగూడెం, ఖమ్మం, ఇగావే శ్రావణ్ (23) బుర్హాన్ పురం, ఖమ్మం, .దోతుల సాయి రాఘవేంద్ర (23) మేకలబండ పార్క్ 2, ఖమ్మం. వీరంతా గత కొంత కాలం నుండి గంజాయి తాగడానికి ఇతరులకు అమ్మడానికి అలవాటుపడి అందులో భాగంగా శ్రీలం రవి పెండ్రా వరుణ్ ఇద్దరు కలిసి వారం రోజుల క్రితం భద్రాచలం అవతల సీలేరు కు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి సుమారు అర కేజీ గంజాయి తీసుకువచ్చి, వారివద్ద మిగిలిన గంజాయిని, పొట్లాలుగా కట్టి అమ్మడానికి ప్రయత్నించుచుండగా నలుగురిని పట్టుకొని, సుమారు10,000/-ల విలువ గల 400 గ్రాముల ఎండుగంజాయి 4 సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండు కు తరలించారు



# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా నియమితులైన రాయల

**మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన**

**పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ కోసం,పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు రాయలకు పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువా కప్పి, ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బచ్చలకూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన రాయలకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా ప్రభుత్వం నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన రాయల కు అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన



కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల యువజన నాయకులు యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మాజీ సీ.ఎం.డీ ఎన్ శ్రీధర్ కు షాక్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

**– శ్రీధర్ నియామకాన్ని వ్యతిరేకంచిన రాష్ట్ర ప్రభుత్వం**

**–అయోమయంలో సింగరేణి మాజీ బాస్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి మాజీ సీ.ఎం.డీ ఎన్ శ్రీధర్ కు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఎన్.ఎం.డీ.సీ సీఎం.డీ గా ఎన్.శ్రీధర్ నియామకం ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. 2023 మార్చి 18 న పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ సెలక్షన్ బోర్డ్ ఎన్.ఎం.డీ.సీ టాప్ పోస్ట్ కోసం 7 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసింది. సింగరేణి మాజీ బాస్ కూడా ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్.ఎం.డీ.సీ ఉన్నత పదవికి అతని పేరును అనుకూలంగా సిఫార్సు చేసింది. సింగరేణి మాజీ బాస్ బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్,కేటీఆర్, కవితలకు సన్నిహితులుగా వ్యవహరించారని విమర్శలు ఉన్నాయి. ఆ కారణంగా మొత్తం బీఆర్ఎస్ పాలనలో 9 ఏళ్ల పాటు సింగరేణి బాస్‌గా కొనసాగారు. సింగరేణిలో ఎక్కువ కాలం పనిచేసిన అధినేత ఆయనే. ఈ సమయంలో బి ఆర్ ఎస్, టి బి జి కే ఎస్ కి కాంట్రాక్టులు, కొనుగోలు ఆర్డర్లు, బదిలీలతో పాటు ఓవర్‌బర్డెన్ తొలగింపు కాంట్రాక్టులు, ఎండిఓ నియామకాలు, భూ కేటాయింపులు, భవనాల కేటాయింపు, క్వార్టర్స్ కేటాయింపు, మెడికల్ అన్‌ఫిట్‌లు, సిఎస్ఆర్ నిధుల కేటాయింపు, డిఎంఎఫ్ టి నిధులు వంటి వాటికి సంబంధించి అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయని తెలుస్తుంది. ఎమ్ఒయు కింద అవసరమైన మేరకు కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా అతని కొనసాగింపును రాష్ట్ర ప్రభుత్వం చేసింది. దీనిపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. 99వ ఏజీఎంలో సింగరేణి బాస్‌గా కొనసాగేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇది అప్పట్లో సంచలన వార్తగా మారింది. 2019లో టి బి జి కే ఎస్ పదవీకాలం ముగిసినప్పటికీ, అతను 5 సంవత్సరాలు యూనియన్ ఎన్నికలు నిర్వహించలేదని కార్మిక సంఘాలు సైతం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది.సాధారణంగా పిఈఎస్ బి ద్వారా ఎంపికైన 3 నెలలలోపు, అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లు జారీ చేయబడతాయి.2023 మార్చ్ 18నుండి పిఈఎస్ బి అన్ని ఎంపికలను కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది కానీ ఎన్ఎండిసి పోస్ట్ కోసం సింగరేణి బాస్ ప్రతిపాదనను ఆమోదించలేదు. పిఈఎస్ బి ఎంపిక ప్యానెల్ సాధారణంగా ఒక సంవత్సరానికి చెల్లుబాటు అవుతుంది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సింగరేణిలో ఆయన పదవీకాలాన్ని పొడిగించలేదు. అతను సింగరేణి నుండి తొలగించబడ్డాడు. తెలంగాణ జీఏడీ విభాగంలో రిపోర్టు చేయాల్సిందిగా కోరారు. నెల రోజులుగా పోస్టింగ్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు. తరువాత షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో నియమించబడ్డాడు. ఈ పరిణామాల కారణంగా అవమానానికి గురైన అతను ఇప్పుడు ఎన్ఎండిసి టాప్ పోస్ట్‌పై దృష్టి సారించి అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను పొందడానికి తన స్థాయిని ఉత్తమంగా ప్రయతించారు. రాష్ట్ర జిఏడి ఇంధన శాఖలు, చీఫ్ సెక్రటరీ, బొగ్గు మంత్రిత్వ శాఖలో కూడా అతనిపై విచారణ కోసం చాలా ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. అవినీతి పిర్యాదులు సీ.వీ.సీ కి చేరడం తో ఎన్.ఎం.డీ.సీ సీఎం. డీ గా పగ్గాలు చేపట్టకుండా కోల్ మినిస్ట్రీ అడ్డుకుంది.పబ్లిక్ ఎంటర్ ప్రైసెస్ ప్రతిపాదన ను అపాయింట్ మెంట్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ తిరస్కరించింది. దింతో ఎన్ .ఎం. డీ.సీ కొత్త సీ.ఎం డీ ఎంపిక కోసం ప్రక్రియ ను ప్రారంభించాలని స్టీల్ మినిస్ట్రీ ఆదేశించింది.

## 108 ఈయం టీలకు శిక్షణా తరగతులు



ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) – ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జిల్లా కేంద్రంలోని రామవరం రైతు వేదికలో ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఈఎం ఈ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో వివిధ మండలాలలో 108 లో అత్యవసర సేవలు అందిస్తున్న ఈ ఎంటిలకు శిక్షణ తరగతులు జరుగుతున్నవి. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈఎంటీలకు ప్రధమ చికిత్స వైద్యం తదితర అంశాలపై గజేందర్ ప్రమోదులు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన పరమ ఆకాష్ ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకుగాను సర్టిఫికెట్ ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఈఎంఈ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ 108 సిబ్బంది అత్యవసర సేవల విభాగంలో కీలక పాత్ర వహిస్తున్నారని కనుకనే వారికి ప్రతి సంవత్సరం వారం రోజులు పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాలకు గురైన క్షతగాత్రులను వైద్యశాలకు తరలించే క్రమంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ వారిని సురక్షితంగా ప్రాణాపాయ స్థితి నుండి ఎలా కాపాడాలో ఈ శిక్షణ తరగతులు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల కేంద్రానికి చెందిన ఈ ఎం టి పరమ ఆకాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు ఆదివాసులకు అన్యాయం చేస్తున్నాయి

**– మహబూబాబాద్ ఎంపీ సీటు పోటీకి లంబాడీలకు కేటాయించడం అన్యాయం**

**– ఆదివాసి బిడ్డ మైపతి అరుణ్ కుమార్ ను గెలిపించుకుంటాం**

**– ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు సనప కోటేశ్వరరావు**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీ చేసే విషయంలో అన్ని రాజకీయ పార్టీలు లంబాడి సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి ఆదివాసిలకు తీరని అన్యాయం చేశారని ఆదివాసీల పోరాట సమితి నాయకులు సనప కోటేశ్వరరావు మైపత్తి అరుణ్ కుమార్ లు ధ్వజమెత్తారు. మంగళవారం కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గిరిజన సమస్యలపై అవగాహన కలిగి విద్యార్థికుడైన మైపతి కిరణ్ కుమార్ ను బరిలో దింపడానికి నిర్ణయించుకున్నామని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ లంబాడి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ ఆదివాసీలను చిన్నచూపు చూస్తున్నారని పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉపయోగించుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన లంబాడీలు ఎస్టీల కిందకు రారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నాలుగు లక్షల ఆదివాసీల ఓట్లు ఉన్నాయని, అందరూ ఏకమై ఈ స్థానాన్ని గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. మై పొత్తు అరుణ్ కుమార్ ను గెలిపించుకోవడానికి ఆదివాసీ విద్యార్థి, యువజన, తుడుం దెబ్బ, తదితర సంఘాలన్ని ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎట్టి శ్రీనివాస్, పోదెం రామ్మూర్తి, మోకాళ్ళ సతీష్, కల్తీ రాంప్రసాద్, ఈసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్నసమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేలు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సీఐటీయూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ఎంప్లాయాస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీపిలుపు మేరకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావ్ కు వినతి పత్రం అందించారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఆరునెలలకు పైగా వేతనాలు బకాయి ఉన్నాయని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వంపైఒత్తిడి తేవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎన్నికల ముందు పంచాయతీ కార్మికుల సమస్యలుపరిష్కారం చేస్తామని, వేతనాలు పెంచుతామని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంకట్రావు స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ లేఖ రాస్తానని సమస్యలను మంత్రి దృష్టి తీసుకుని పరిష్కారం చేసేందుకు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేసిన వారిని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి జిల్లా ఉపాధ్యక్షుడు బాల నర్సారెడ్డి తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, శ్రీనివాస్ విజయ్, చెన్నకేశవులు, రాయల రాములు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది.

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పిసిసి ఆదేశాల ప్రకారం పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకి సరైన సందర్భంలో గుర్తింపు తప్పక లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం 37 కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గతంలో పనిచేసి ప్రజల మన్ననలను పొందిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడాన్ని హర్షిస్తూ హైదరాబాదులోని తమ నివాసంలో గొడిశాల రామనాథం పోదెం వీరయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను సిరసావహిస్తూ ఏ స్థానంలో పోటీ చేయమని ఆదేశించిన మరుక్షణమే గెలుపు కోసం అంకితభావంతో పనిచేసి విజయాన్ని పొందిన మంచి వ్యక్తి అని కొనియాడారు. అభివృద్ధి లక్ష్యంగా తన ఎమ్మెల్యే పదవీకాలంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా నిజాయితీతో కష్టపడి పని చేసిన మంచి వ్యక్తి అని అటువంటి నాయకుని గుర్తించి తగిన అవకాశం ఇవ్వడం భద్రాచలం పినపాక ములుగు నియోజకవర్గ ప్రజలందరినీ ఆనందపరిచిందన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా తమ బాధ్యతలను కర్తవ్యాలను చిత్తశుద్ధితో నెరవేర్చి ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా వారి పనితనం ఉంటుందని ఆశిస్తూ వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.



## మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ తో అన్ని రంగాలలో ముందుకు వెళుతున్నారు

**–తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు వేడుకలు కొత్తగూడెం క్లబ్ లో అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరయ్యారు. మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ తో పోటీపడి మరి అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని మహిళలు ఉద్యోగాలలో రాజకీయాలలో, కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఉద్యోగస్తులైన మహిళా అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ పోషణ కూడా చూసుకుంటూ ముందుకు వెళ్తున్నారని వారి సహకారం ఓపికకు చేతులెత్తి మొక్కలని సూచించారు. అందరూ మహిళలకు కుటుంబ వ్యవహారాలలో ఉద్యోగ వ్యవహారాలలో సహకరించి వారికి ఉన్న సమస్యలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా అధికారులలో సగభాగం మహిళలు ఉండటం జిల్లా పాలనాధికారిగా మహిళా జిల్లా నీ ముందుకు నడిపించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారందరి సహకారంతో జిల్లా అభివృద్ధిలో నడుస్తుందని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం గెజిటెడ్ అధికారులు సమావేశం కావడానికి వారి సమస్యలను చర్చించడానికి కనీసం యూనియన్ కార్యాలయాలు కూడా అందుబాటులో లేవని వాటిని ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారులకు వివిధ డిపార్ట్మెంట్లో పని చేసే మహిళా అధికారులకు వారి సేవలను గౌరవిస్తూ సన్మానించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద మహిళ విద్యార్థులకు సుమారు 40 మందికి నూతన వస్త్రాలు టీజీవో తరఫున బహకరించటం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు అన్ని సంఘాల నాయకులు సభ్యులు ఏలూరు శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి విజయ్ కుమార్, కార్యదర్శి కష్టాల వెంకటేశ్వర్లు, కోశాధికారి బీదస్రు, అసోసియేషన్ అధ్యక్షులు అబ్రహం, డివిజన్ అధ్యక్షులు జై తిరుపతి, కార్యదర్శి ఎన్ కనకదుర్గ, మహిళా అధ్యక్షురాలు, జిల్లా అధికారులు దుర్గమ్మ, రుక్మిణి దేవి, విజేత, తిరుమలేష్, యు శ్రీనివాస్, ధన్సింగ్, ఎం శ్రీనివాస్, మోదుగ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా టీజీవో కార్యదర్శి యాదాద్రి, టీఎన్జీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమర్, రామారావు , కార్యదర్శి చైతన్య భార్గవ్, వివిధ సంఘాల ఉద్యోగ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చండి మహాప్రభో..!



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని కొప్పురాయి పంచాయతీలో ని లక్ష్మీపురం గ్రామ ప్రజలు మంచి నీటి బోరు పంపు చెడిపోయి రోజులు గడుస్తున్న నేటికి గ్రామపంచాయతీ అధికారులు రిపేరు చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ నీరు కూడా రావడంలేదని, మా గ్రామం కు మంచినీరు అందించిగ్రామ ప్రజల దహార్తి తీర్చాలని గ్రామస్తులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. గ్రామంలో ఉన్న గొడ్డు గోదా మూగజీవాలకు కూడా నీరు లేక ఇబ్బందులు పడుతున్నాయని, వాగుల వెంబడి వెళ్లి తెచ్చుకోవాల్సినా పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గ్రామంలో ఏ శుభకార్యాలు జరిగిన వాగుల వెంబడి చెరువుకుంటలే వెంబడి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని తమ గ్రామానికి మంచినీరు అందించాలని వేడుకుంటున్నారు.

## ఫౌండ్రీమేన్, మౌల్డర్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – ఫౌండ్రీమేన్, మౌల్డర్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం నాయక్ కు ఎక్స్టర్నల్ పోస్టుల్లో ఫౌండ్రీమేన్, మౌల్డర్ ట్రైనీ అభ్యర్థులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సింగరేణిలో వెలువడిన ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ లో ఫౌండ్రీమేన్,మౌల్డర్ ట్రైని అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. ఫౌండ్రీమేన్, మౌల్డర్ ట్రైని చేసిన వారికి సింగరేణిలో ఒక్క పోస్టు కూడా కేటాయించలేదని ఇలాంటి నోటిఫికేషన్ ఎప్పుడు సింగరేణిలో చూడలేదన్నారు. ఈ సారి నోటిఫికేషన్ కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఫౌండ్రీమెన్, మౌల్డర్ అభ్యర్థులకు ప్రభుత్వం చాలా అన్యాయం చేసిందని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు సరిగా లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉద్యోగాల అవకాశాలు మెరుగవుతుందని అనుకున్న తాము నోటిఫికేషన్ చూసి నిరాశ చెందాల్సి వస్తుందన్నారు. సింగరేణి అధికారులు ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ఫౌండ్రీమాన్,మౌల్డర్ ట్రైనీ అభ్యర్థులకు కూడా పోస్టులు కేటాయించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంత రావు, సందీప్, ప్రవీణ్, సంతోష్, శ్రీరామ్, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నైజాం ను గడగడలాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం

**–సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి**

**–సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి,భుక్తి, విముక్తి కావాలని,బానిసత్వం, వెట్టిచాకిరి పోవాలని పోరాడిన మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి కార్యక్రమం కొత్తగూడెం స్థానిక సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మాట్లాడారు. పదేళ్ల వయసులోనే మాక్సిం గోర్కి నవల 'అమ్మ'ను చదివి స్ఫూర్తి పొంది కమ్యూనిస్టు పార్టీలో చేరారనీ, మల్లు స్వరాజ్యం నిజాం కాలంలో వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో పాల్గొన్నారన్నారు. 13 ఏళ్ల వయసులోనే మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సాయుధ పోరాటంలోకి దిగారనీ, తెలంగాణలోని పల్లెపల్లెకు తిరిగి నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారనీ, నైజాం పోలీసులు, భూస్వాముల ప్రైవేటు సైన్యాలను హడలెత్తించేలా గెరిల్లా పోరాటంలో పాల్గొన్నారన్నారు. అప్పట్లో ఆమెను పట్టిస్తే రూ.10 వేల నజరానాను నిజాం ప్రభుత్వం ప్రకటించిందనీ,పాటలు కైగట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడం, భూస్వాముల గడీలపై దాడులు చేయడం, ధాన్యాన్ని పేదలకు పంచడం, గ్రామాలను విముక్తి చేసి, భూములను రైతులకు పంచి ఇవ్వడం లాంటి కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారని తెలిపారు. రైతులను, మహిళలను, గిరిజనులను ఏకం చేసి గెరిల్లా పోరాటం చేశారనీ, ఆమె బాణీ కట్టిన 'ఉయ్యాలో ఉయ్యాలా' పాట ఉద్యమాన్ని ఉధ్రుతలూగించిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు మంద నరసింహారావు , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం జ్యోతి,లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మీ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విజయగిరి శ్రీనివాస్, వై వెంకటేశ్వర్లు కొత్తగూడెం పట్టణ నాయకులు నందిపాటి రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎం బి సీ కార్పొరేషన్ చైర్మెన్ జైపాల్ కి సన్మానం



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం వడ్డెర సంఘం జిల్లా కార్యవర్గం హైదరాబాద్ పటాన్ చెరువు వడ్డెర సంఘం నాయకులు జరిపేటి జైపాల్ కి కాంగ్రెస్ పార్టీ ఎం బి సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశార. తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిల మల్లు ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా కార్యవర్గం తనకు పుష్ప గుచ్చం అందచేసి శాల్వ తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, భద్రాద్రి జిల్లా వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముద్దంగుల శేఖర్, రౌత్ శివ, పల్లపు చందు, సంపంగి భాస్కర్,బోసు శివలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నంబూద్రిపాద్ వర్ధంతి



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భారతదేశంలో కమ్యూనిస్ట్ (మార్క్సిస్ట్) ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ వర్ధంతి కార్యక్రమం స్థానిక కొత్తగూడెం సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు రమేష్ కుమార్ మక్కడ్ ఇఎంఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కులంపై సంఘ సంస్కరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారనీ, 1931లో చదువులు విడిచిపెట్టి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారనీ, సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారనీ తెలిపారు. అప్పటి నుంచి దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన కాంగ్రెస్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారనీ,కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి నంబూద్రిపాడ్ పునాది వేశారన్నారు. ఇందుకోసం రెండు పోరాట మార్గాలను ఎంచుకున్నాడనీ, ఒకటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, రెండోది భూ భూస్వామ్య వ్యతిరేక పోరాటమనీ అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీని మరింత విస్తరించేందుకు పార్టీకి తన ఆస్తి వాటాను విరాళంగా ఇచ్చారన్నారు. ఇ.ఎం.ఎస్. 1957లో కేరళ ఏర్పడిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ మెజారిటీ సాధించిన తర్వాత భారతదేశంలో తొలి కమ్యూనిస్టు ముఖ్యమంత్రిగా నంబూద్రిపాద్ రికార్డులకెక్కారన్నారు, ఇది సహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం 1959లో ఆయన ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసిందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ భూ సంస్కరణల చట్టాన్ని అమలు చేసేందుకు 1967లో కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇ.ఎం.ఎస్. 1964లో జరిగిన అఖిల భారత మహాసభలో కేంద్ర కమిటీకి , పార్టీ పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారనీ, ఆయన మరణించే వరకు ఈ పదవిలో కొనసాగారనీ, 1977లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా నంబూద్రిపాడ్ ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సమ్మయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం , నాయకులు నాగకృష్ణ ,రామ్ చరణ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.